సాహిల్ గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-07-2025,శనివారం



## అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు

.బంగాళాఖాతంలో అల్పపీడనం: వర్షాలకు ప్రధాన కారణం
.ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం:హెచ్చరికలు
.తెలంగాణలో ఎల్లో అలర్ట్: ముఖ్యమంత్రి ఆదేశాలు
.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
.పిడుగుల పట్ల జాగ్రత్త
.గంటకు 30నుంచి40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
.అల్పపీడనం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు


**జూలై19,ఓవైపు రుతుపవనాల** ప్రభావం, మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు భారీ వర్షాలను తీసుకురానున్నాయి. రాబోయే మూడు రోజులపాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.అల్పపీడనం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు అల్పపీడనం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు బంగాళాఖాతంలో అల్పపీడనం:వర్షాలకు ప్రధాన కారణం వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఈ అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం వల్ల తెలుగు రాష్ట్రాలపై భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉండనుంది. రుతుపవనాలు కూడా చురుగ్గా కదులుతుండటంతో,ఈ రెండింటి కలయిక విస్తారమైన వర్షాలకు దారితీస్తుంది. ఇప్పటికే శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి,జనజీవనం స్తంభించిపోయిందిం.ఈ నేపథ్యంలో, రాబోయే మూడు రోజుల వాతావరణ హెచ్చరికలు ప్రజలను మరింత అప్రమత్తం చేస్తున్నాయి. **ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం:** హెచ్చరికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉందని (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ) ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ చేశారు.శ్రీకాకుళం,విజయనగరం,మన్యం,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల, పల్నాడు,ప్రకాశం,నెల్లూరు,కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్య సాయి,వైఎస్సార్,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా, >>2

## ఉప్పాడ తీరం కోతకు శాశ్వత పరిష్కారం




**జూలై19,విజయవాడ :** ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య రూ.323కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది.ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.కేంద్రానికి రాష్ట్రం నుంచి ప్రతిపాదనలు.పిఠాపురం హామీ అమలులో పవన్ కళ్యాణ్ నిబంధనలకూ ఎటూ తలొగ్గలేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోంమంత్రి అమిత్‌షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం.ఆంధ్రప్రదేశ్కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్లో ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.ఉప్పాడ తీరాన్ని కాపాడేందుకు పవన్ కల్యాణ్ కృషి ఫలించింది - రూ.323 కోట్ల రక్షిత గోడ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు.ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు.ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో >>2

## ఫేస్ రికగ్నిషన్ తో పింఛన్ తీసుకోవచ్చు



**జూలై19,హైదరాబాద్:** తెలంగాణలో ఆసరా పథకంలో భాగంగా అర్హులైన వారికి పింఛన్లు అందిస్తోంది ప్రభుత్వం.అయితే వీటిలో కొంత మందికి బ్యాంక్ అకౌంట్స్ లేవు వారికి నేరుగా వేలిముద్రలు తీసుకొని పింఛనులు పంపిణీ చేస్తున్నారు.ఒక వేళ వేలి ముద్ర పడకపోతే ఆ నెల పింఛన్ ఆగినట్లే.ఇలా దీనిలో వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులకు గురవుతున్నారు.ఇక సమస్య లేకుండా పరిష్కారం తీసుకొచ్చారు అధికారులు.రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకంలో భాగంగా అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు అందిస్తోంది.ఇకపై సులభంగా పింఛన్లు తీసుకోవచ్చు అయితే ఈ పంపిణీలో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి.ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలు లేని వారికి వేలిముద్రల ద్వారా పింఛన్లు ఇస్తున్నారు.కానీ వృద్ధుల వేలిముద్రలు నుంచి సరిగా పడకపోతే ఆ నెల పింఛన్ ఆగిపోయేది.ఇది వారికి తీవ్ర ఇబ్బందులు కలిగించేది.అంతేకాకుండా మరణించిన లబ్దిదారుల పేర్లను తొలగించకుండా పింఛన్లు స్వాహా చేస్తున్న ఘటనలు కూడా >>2

## ఎనిమిది జిల్లాలను కలుపుతూ ఔటర్ రింగ్ రైలు ప్రయాణం




**జూలై19,హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్, నాంపల్లిపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు చేపట్టనుండటం ప్రతిపాదనలు సిద్ధం చేసింది సికింద్రాబాద్ స్టేషన్ ఆరు మార్గాలతో అనుసంధానం చేయడానికి ఔటర్ రింగ్ రైలు మార్గానికి మూడు రకాల ఎలైన్మెంట్లతో దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుతో జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి రాకపోకలు మరింత సులభమవుతాయి. ఆయా జిల్లాల్లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి రైలు కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది.ఎనమిది జిల్లాలకు ప్రయోజనం ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్కు దగ్గరలో ఉన్న ఎనమిది నుంచి పది జిల్లాలకు ప్రయోజనం కలుగుతుంది. 24 నుంచి 36వరకు కొత్తగా రైల్వే స్టేషన్లనూ నిర్మిస్తారు. మొదటి ప్రతిపాదన ప్రకారం 508కిమి నిడివితో 120 మలుపులతో ఈ మార్గం ఉంటుందని నక్షవేశారు.16.42కిమి నిడివి టన్నెలు కూడా ఇందులో ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ మార్గం కారణంగా 34 కొత్త స్టేషన్ల నిర్మాణం మార్గంలో చేపడుతారు. మొదటి ప్రతిపాదన గాడిన పెట్టాలంటే 17,763కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. రెండో ప్రతిపాదన 511.55 కిమినిడదివతో 152 మలుపులతో ఉంటుంది. ఇందులో 11.15కిమి సొరంగ మారాలు ఉంటాయి కొత్తగా 35 స్టేషన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ రెండో ప్రతిపాదన అమలు చేయాలంటే 15964కోట్ల మూలదదనవ్యం అవుతంది. >>2

## ఎప్ సెట్లో 77,561 సీట్లు భర్తీ5493 సీట్లు ఖాళీ




.31 నుంచి ఆగస్టు 2 లోపు కాలేజీల్లో చేరాలి
.సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన

**జూలై19,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటుఇంజనీరింగ్,ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్ తోపాటు అగ్రికల్చర్,ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్సెట్ 2025 కౌన్సెలింగ్లో మొదటి విడత సీట్ల కేటాయింపులో 77,561మందికి సీట్లను కేటాయించారు.మరో5493సీట్లు ఖాళీగాఉన్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు.సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఎప్సెట్ కౌన్సెలింగ్లో భాగంగా మొదటిసారిగా ప్రారంభించిన మాక్ సీట్ అలకేషన్ను ఈ నెల 12న శనివారం ప్రకటించారు.వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 77,154 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మాక్ సీట్ అలకేషన్లో సీటు పొందిన వారు తమ వెబ్ ఆప్షన్లను మార్చుకోవడానికి ఈ నెల 15 వరకు అవకాశం కల్పించగా, మాక్సిట్ అలకేషన్లో భాగంగా సీటు పొందిన వారిలో 44,553మంది తమ వెబ్ ఆప్షన్లలో >>2

## ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకుగా ఎస్.బి.ఐ




**జూలై19,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** తన విశాలమైన సేవల ద్వారా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ 2025 సంవత్సరానికి గాను ను ప్రపంచంలోనే అత్యుత్తమ కన్జ్యూమర్ బ్యాంక్గా ప్రకటించింది.ఈ ఘనత భారత బ్యాంకింగ్ రంగానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది.దేశంలోనే కాకుండా,అంతర్జాతీయంగా కూడా కస్టమర్ సేవల్లో తనదైన ప్రత్యేకతను చూపించగలిగింది.వాషింగ్టన్‌లో జరగనున్న సదస్సులో అవార్డు ప్రదానం ఈ ప్రతిష్టాత్మక అవార్డు వచ్చే అక్టోబర్ 18న అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో జరగనున్న అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రపంచ బ్యాంక్ వార్షిక సదస్సులో చైర్మన్ శ్రీసీ.ఎస్.శెట్టి స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం గ్లోబల్ ఫైనాన్స్ వేదికగా నిర్వహించనుండగా,ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్యాంకింగ్, ఆర్థిక సంస్థల నేతలు పాల్గొంటారు. ఇది భారతీయ బ్యాంకింగ్ రంగానికి ఒక గొప్ప గుర్తింపుగా భావించవచ్చు.52 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్న ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని ప్రతి మూలలో తన సేవలను విస్తరించడమే కాకుండా,మొత్తం 52కోట్ల మంది వినియోగదారులకు బ్యాంకింగ్ సేవలను అందిస్తోంది.డిజిటల్‌బ్యాంకింగ్,రూరల్‌ఫైనాన్స్,రుణాలు, విద్యారుణాలు,మహిళల ఆర్థిక సాధికారత వంటి అనేక విభాగాల్లో తన ముందడుగు చూపిస్తుంది.ఈ అవార్డుతో మరింత సేవా దృక్పథంతో వినియోగదారుల మద్దతు మరింతగా సంపాదించనుంది.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి అరెస్టు వారెంట్ కు సిట్ పిటీషన్

**జూలై19,ఏపీ లిక్కర్ స్కామ్** కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి పై విచారణ వేగంగా సాగుతోంది. ఈ వ్యవహారంలో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయాలని కోరుతూ సిట్ అధికారులు విజయవాడలోని ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన వెంటనే, సిట్ చర్యలకు దిగింది.అయితే కోర్టు వారు ఆశించిన విధంగా స్పందించలేదు. పిటిషన్‌ను పరిశీలించిన కోర్టు, కీలకమైన పత్రాలు జత చేయలేదని గమనించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన మెమో సహా కీలక ఆధారాల్లేకుండా పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుపడింది.దీంతో పిటిషన్‌ను తిరిగి సిట్‌కు పంపింది.ముందస్తు బెయిల్ నిరాకరణ తర్వాత తలదాచుకున్న ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. కానీ అక్కడ నిరాకరణ ఎదురైంది. అనంతరం సుప్రీంకోర్టుకెళ్లిన ఆయనకు అక్కడ కూడా బెయిల్ లభించలేదు. దీంతో మిథున్ రెడ్డి కనిపించకుండా పోయారు. దేశం విడిచి పారిపోవద్దనే ఉద్దేశంతో సిట్ అధికారులు లుకౌట్ నోటీసు జారీ చేశారు.సోదాలకు సిద్ధమైన సిట్ ముందస్తు బెయిల్ నిరాకరణతో సిట్ మరింత యాక్టివ్ అయింది.ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలకు సిద్ధమవుతోంది. చట్టపరంగా అరెస్ట్ చేయడానికి అవసరమైన న్యాయ పత్రాలతో ఏసీబీ కోర్టును ఆశ్రయించినా, పత్రాలు అసంపూర్తిగా ఉండటంతో కోర్టు పిటిషన్ తిరస్కరించింది.తిరిగి కోర్టును ఆశ్రయించనున్న



సిట్ ఇప్పుడు సంబంధిత పత్రాలతో కూడిన పిటిషన్‌ను మళ్లీ దాఖలు చేయాలని సిట్ సిద్ధమవుతోంది. మిథున్ రెడ్డి ఎక్కడున్నారన్న దానిపై స్పష్టత లేకపోవడంతో విచారణ మరింత గందర గోళంగా మారింది.అరెస్టు వారెంట్ జారీ చేయాలంటూ కోర్టును ఆశ్రయించింది.ఇప్పటికే విచారణలో సహకరించకపోవడం,ఆధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొంటూ, ఆయన అరెస్టు అవసరమని పిటిషన్ దాఖలైంది. ముందస్తు బెయిల్ లభించకపోవడం,కోర్టు నిరాకరణలు.ఇవన్నీ కలిపి ఈ కేసు రాజకీయంగా తీవ్రదుమారం రేపే అవకాశముంది.పురావాల ఆధారంగా మిథున్ రెడ్డి ఈ స్కామ్‌కు ప్రధాన పాత్రధారిగా ఉన్నారని, ప్రభుత్వానికి భారీ నష్టాన్ని కలిగించినట్లు ఎస్ఐటీ వాదిస్తోంది. అయితే ఈ కేసులో మిథున్ రెడ్డి ఇప్పటివరకు స్పందించక పోవడం,విచారణకు హాజరుకాకపోవడంతో పిటిషన్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ అభియోగాలపై రాజకీయ ప్రక్కనకూడా విమర్శల వెల్లువెత్తుతున్నాయి.జగన్ ప్రభుత్వంపై మరోసారి ప్రతిపక్షాలు నిప్పులు చెరుగుతున్నాయి.ఈ కేసుప మలుపు తీసుకుంటుందో అనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది.

# అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు



>> విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తీర ప్రాంత ప్రజలు,మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.తెలంగాణలో ఎల్లో అలర్ట్:ముఖ్యమంత్రి ఆదేశాలు తెలంగాణలోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.దక్షిణ కోస్తా ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో, రెండు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు. ఈ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు తగిన సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే సహాయక శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈరోజు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ముఖ్యంగా, జగిత్యాల, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్ధిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. అంటే ఈ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాజధాని నగరం హైదరాబాద్‌లో ఇప్పటికే శుక్రవారం కురిసిన వర్షానికి రోడ్లు జలమయం కావడంతో పాటు ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం లేదా అత్యవసరమైతేనే బయటకు వెళ్లడం మంచిది.ముఖ్యమైన సూచనలు:పిడుగుల పట్ల జాగ్రత్త: ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద నిలబడొద్దు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి.ప్రయాణాల్లో జాగ్రత్త: రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున, ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.వార్తలను గమనించాలి: ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలి. ఈ వర్షాలు కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ,భారీ వర్షాల వల్ల కలిగే నష్టాలను నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.

# ఎనిమిది జిల్లాలను కలుపుతూ ఔటర్ రింగ్ రైలు ప్రయాణం

>> మూడో ప్రతిపాదన అమలు చేయాలంటే మాత్రం రూ.12070కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది.మూడో ప్రతిపాదన నిడివి 392.03కి.మీ ఉంటుంది. అందులో 77 మలుపులు, 2.88కిమి సొరంగం, 26కొత్త రైల్వే స్టేషన్లతో ఔటర్రింగ్ రోడ్కనెక్టివిటి జరిగే అవకాశం ఉంది. ఔటర్ రింగ్ రైలు ఎలైన్మెంట్లలో ఆప్షన్1,3లు 8 జిల్లాల పరిధిలోకి వస్తున్నాయి. ఇందులో మెదక్, వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్నగర్ యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాలు ఉన్నాయి. ఆప్షన్ 2లో పై ఎనిమిది జిల్లాలతో పాటు జనగామ, కామారెడ్డి జిల్లాలు ఉన్నాయి. ఔటర్రింగ్లుతో ఆరు మార్గాలను సికింద్రాబాద్ కాజీపేట, సికింద్రాబాద్‌వాడి, సికింద్రాబాద్ డోన్, సికింద్రాబాద్ ముద్దేడ్, సికింద్రాబాద్ కొత్తపల్లి గుంటూరు, సికింద్రాబాద్ – అనుసంధానం చేయడానికి వీలవుతోంది.అనేక రాష్ట్రాల మీదుగా ప్రయాణించే గూడ్స్ రైళ్లను ఎక్కువగా మళ్లించడానికి వీలవుతుంది.వాటిని సికింద్రాబాద్ వరకు రాకుండా మధ్యలోనే రింగ్ రైలు మార్గం ద్వారా ఇతర రూట్లలోకి మళ్లించడానికి అవకాశం ఉంటుంది. తద్వారా సికింద్రాబాద్, హైదరాబాద్,నాంపల్లి స్టేషన్లపై ఒత్తిడిని తగ్గించవచ్చు. అంతర్రాష్ట్ర, దూర ప్రాంత వాహనాలు హైదరాబాద్ నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి వెళ్లిపోతున్న మాదిరే,రింగ్ రైలు మార్గంతోనూ అలాంటి ప్రయోజనం ఉంటుంది. బెంగళూరు,చెన్నై,ముంబయి లాంటి ప్రధాన నగరాల్లో ముఖ్యమైన రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు శివార్లలో రైల్వే టెర్మినళ్లు నిర్మించారు. కానీ రింగ్ రైలు ఎక్కడా లేదు. 2023లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రకటించింది. 2023 సెప్టెంబరులో ఫైనల్ లొకేషన్ సర్వే చేసేందుకు అనుమతి ఇవ్వగా,అది ఇటీవల పూర్తయింది.

# ఉప్పాడ తీరం కోతకు శాశ్వత పరిష్కారం

>> కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్స్యకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిధుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనసేన పార్టీ తన ఖిఎక్స్ హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# ఇకపై ఫేస్ రికగ్నిషన్ తో పింఛన్ తీసుకోవచ్చు

>> వెలుగులోకి వచ్చాయి.ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం ఇప్పుడు సరికొత్త విధానాన్ని ప్రవేశపెడుతోంది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పింఛన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత వ్యవస్థను అమలు చేయనుంది.దీని కోసం సెర్ఫ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక యాప్ను రూపొందించారు.ఈ యాప్ ద్వారా పింఛన్ ఇచ్చే సమయంలో వేలిముద్రతో పనిలేకుండానే లబ్ధిదారుని ముఖాన్ని గుర్తించి పింఛన్ పంపిణీ చేస్తుంది.ఇది వేలిముద్రలు పడని వృద్ధులకు ఇతర సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు పొందేందుకు మార్గం సుగమం చేస్తుంది.ఈ నూతన విధానం అమలు కోసం పుర కమిషనర్లు, బిల్ కలెక్టర్లు, ఎంపీడీఓలు,ఎంపీఓలు,పంచాయతీ కార్యదర్శులు,తపాలాశాఖ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.పింఛన్ల పంపిణీలో పారదర్శకతను పెంచడానికి దుర్వి నియోగాన్ని అరికట్టడానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు.వాటిలో మరణించిన పెన్షన్ దారుల స్థానంలో వారి భార్యలకు అర్హత ఉంటే అవకాశం కల్పించడం.వలస వెళ్లి మూడు నెలలుగా పింఛన్ తీసుకోని, లేదా మృతిచెందిన లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించడం. సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయిన పింఛన్లను పరిష్కరించడం.రెగ్యులర్ పెన్షన్ దారుల వివరాలను క్రమం తప్పకుండా అప్డేట్ చేయడం.పురపాలికల్లో ఏడాదికి పైగా బ్యాంకు ఖాతాల నుంచి పింఛన్ తీసుకోని లబ్ధిదారులను గుర్తించడం.కొత్తగా అర్హులైన వారి వివరాలను రికార్డుల్లో నమోదు చేసి,ప్రభుత్వం అడిగిన వెంటనే ఇచ్చేందుకు సిద్ధంగా ఉంచడం వంటి చర్యలు ఉన్నాయి.ఈ నూతన వ్యవస్థ ద్వారా ఆసరా పింఛన్ల పంపిణీ మరింత వేగవంతంగా.సురక్షితంగా,పారదర్శకంగా జరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు.ఇది లబ్ధిదారులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా తమ పింఛన్లను పొందేలా చేస్తుంది.తద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## యుద్ధ సమయంలో 5 యుద్ధ విమానాలను కూల్చేశారు.ట్రంప్

**జూలై19,అమెరికా అధ్యక్షుడు** డోనాల్డ్ ట్రంప్ ఇటీవల రిపబ్లికన్ నేతలతో జరిగిన ఒక



సమావేశంలో మాట్లాడుతూ, ఇండియా–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో 5 యుద్ధ విమానాలు కూలినట్లు నేను అనుకుంటున్నాను అంటూ తెలిపారు.కానీ ట్రంప్ స్పష్టంగా ఈ విమానాలు ఏ దేశానికి చెందినవో చెప్పలేదు. అంటే ఇవి భారత దేశం దేనా,లేక పాకిస్తాన్‌దేనా అన్నది తెలియని విధంగా వ్యాఖ్యానించారు.పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్,భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.అయితే ఆ సమయంలో అయిదు యుద్ధ విమానాలు కూలినట్లు ట్రంప్ వెల్లడించారు.రిపబ్లికన్ ప్రతినిధులతో జరిగిన డిన్నర్ భేటీలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కానీ ఏ దేశ యుద్ధ విమానాలు కూలిపోయానన్న విషయాన్ని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. ఇది నమ్మలేరు, గాలిలోనే విమానాలను పేల్చేశారు.అయిదో నాలుగో.నాకు తెలిసి అయిదు యుద్ధ విమానాలను కూల్చేశారని ట్రంప్ ఆ మీటింగ్‌లో అన్నారు.


# తెలుగు భాషా విధానంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు

**జూలై19,విజయవాడ:** ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు2026 సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్వర్యంలో తెలుగు భాషా వికాసంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు నిర్వహించనున్నట్లు ఆ పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష చారిత్రక వైభవం, ఆంధ్ర సారస్వత దీప్తి, తెలుగు భాషా వికాసం, తెలుగు వెలుగులు, తెలుగు భాషా రక్షణ ప్రాచుర్యం అంశాలుగా పోటీలు ఉంటాయని, చిత్ర ప్రదర్శన వేడుకకు భారతీయ విద్యా భవన్ ప్రాంగణం, గుంటూరు, అమరావతి వేదికగా 14 సెప్టెంబు 2025 వరకు నిర్వహిస్తామన్నారు. లఘు చలనచిత్ర పోటీలలో పంపే ఎంట్రీలు నిడివి5 నిముషాలు మాత్రమే ఉండాలని, 4 నిముషాలకు తక్కువగా ఉండరాదన్నారు. ఏ వయసు వారైనా పాల్గొనవచ్చని, రాజకీయ పార్టీల అంశాలు, విద్వేషాలు కల్గించే అంశాలు ఉండరాదని, జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లే అంశాలు ఉండరాదని తెలిపారు. ఒకసారి పంపిన ఎంట్రీ వెనక్కు తీసుకోవడానికి వీలు కాదని లఘు చిత్రం యొక్క క్వాలిటీ 720/1040 మెగా ఫిక్సెల్ ఉండాలని, ఎంట్రీలు ఆగస్టు 14వ తారీఖుకు రావాలని తెలిపారు. ఎంట్రీలు ఎఎస్పిషార్ట్ఫిల్మ్కాంటెస్ట్ అట్ ది రేట్ ఆఫ్ జి మెయిల్.కాం కు ట్రాన్స్ఫర్ ద్వారా పంపవల్సి ఉంటుంది.తెలుగు భాషకు స్ఫూర్తిగా లఘు చిత్రాల పోటీ–2026లో బహుమతులు ఈ పోటీలకు ముఖ్య సమన్వయ కర్త గా ప్రముఖ నటుడు, నిర్మాత లోహిత్కుమార్,సాకేత్ ఉదయ గిరి,9182612419 సహ సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్ఎసి తప్పక ముఖ్య సాంకేతిక సభ్యుల నుండి ఇవ్వాలని, ఒక సంస్థ రెండు ఎంట్రీలు వరకు



ఇవ్వవచ్చని తెలిపారు. డాక్యుమెంటరీ, కథాపరమైన చిత్రాలు ఇందులో అనుమతించ బడతాయని, చిత్రాలు రాబోయే తరాల వారికి, తెలుగు జాతికి స్ఫూర్తి కల్గించే విధంగా ఉండాలి. తెలుగు భాష రక్షణకు స్ఫూర్తి కల్గించాలని కోరారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 75వేల రూపాయలు, మూడవ బహుమతి 50వేల రూపాయలు, మూడు ప్రశంసా బహుమతులు, ఒక్కొక్కరికి 10.116 బహుతులు, ఉత్తమ నటుడు, నటి, ఉత్తమ రచన, ఉత్తమ ఛాయాగ్రాహకులకు వ్యక్తిగత బహుమతులుంటాయని తెలిపారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందచేయబడతాయని తెలిపారు. బహుమతి ప్రదానం 3వ ప్రపంచ మహాసభలు, గుంటూరు వేదికపైన 2026 జనవరి 3వ తారీఖున జరుగుతుందని విజేతలయిన చిత్రాలు, ప్రదర్శనలకు అర్హమైన చిత్రాలను ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రదర్శిస్తామని రెడ్డప్ప దవేజి,పి. రామచంద్రరావు తెలిపారు. ఫేస్బుక్, యూ ట్యూబ్లలో ఇతర సామాజిక మాధ్యమాలలో అప్లోడ్ చేసుకోవాలని ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సర్వ హక్కులు ఉంటాయని, పోటీలో పాల్గొనే వారు నిర్వాహకులు ఇచ్చిన ఆన్లైన్ లింక్లో చిత్రాలను అప్లోడ్ చేయాలని, ఈ పోటీల కోసమే లఘు చలనచిత్రాలు నిర్మించబడి ఉండాలని కోరారు. మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఏ పోటీలు నిర్వహించబడు తున్నాయి? తెలుగు భాషా వికాసంపై అంతర్జాతీయ లఘు చలన చిత్ర పోటీలు నిర్వహించనున్నట్టు గజల్ శ్రీనివాస్ తెలిపారు.ఎంట్రీల నిడివి ఎంత ఉండాలి? లఘు చిత్రాల నిడివి గరిష్ఠంగా 5 నిమిషాలు, కనీసం 4 నిమిషాలు ఉండాలి.

# కపిలతీర్థం ఆలయం దర్శించుకోనున్న : సిఎం



**జూలై19,తిరుమల:** స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి శనివారం ఉదయం తిరుపతికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వరుని దర్శించుకోనున్నారు.ఈ సందర్భంగా కపిల తీర్థం పుష్కరిణి, జలపాతం, ఆక్కడ భక్తుల లగేజీలను భద్రపరిచే కౌంటర్లు, పరిసరాలు, పార్కింగ్ విషయాలపై టిటిడి ఇఒ శ్యామలరావు,జెఇఒ బ్రహ్మం,సివిఎసీ కెవి మురళీకృష్ణ, ఎస్ఐలు మనోహర్, వెంకటేశ్వర్లు,విఎసి సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆరోగ్యశాఖ డిప్యూటీ ఇఒ సోమన్నారాయణతో కలసి తనిఖీ చేశారు.సిఎం పర్యటన వేళ భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, భక్తుల నియంత్రణ, స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటీ కానుండటంతో పూర్తిగా సిఎం పర్యటన విజయవంతంచేయాలని ఇఒ కోరారు.ఈ రోజు ఉదయం విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరిన ముఖ్యమంత్రి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తూకివాకం గ్రామానికి చేరుకుని అక్కడ ఉన్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించనున్నారు.మధ్యాహ్నం 12.15 గంటలకు తిరుపతిలోని కపిలతీర్థం చేరుకుని కపిలేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అనంతరం స్వచ్ఛాంధ్ర భాగస్వాములతో ముఖాముఖి సమావేశమవుతారు.

# కల్లు నిషేధిస్తే ఊరుకోం - మంత్రి శ్రీనివాస్ గౌడ్

**జూలై19,హైదరాబాద్:**రాష్ట్రంలోనిగౌడ్లు,గీతకార్మికుల జీవనాధారమైన కల్లును నిషేదిస్తే సహించేది లేదని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీకి తాము వ్యతిరేకమని, అయితే అదే సాకుతో కల్లు వృత్తిని నిషేదించాలని చూస్తున్నారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.కల్లులో కల్తీకి ఏ ఫార్మా కంపెనీ నుండి ఆమందు సరఫరా అవుతుందో, ఆ కంపెనీలను కూడా నిషేధించి, వాటి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గౌడ కులస్తులకు 5 ఎకరాల భూమి ఇస్తామని చెప్పిందని అలాగే పది లక్షల ఎక్స్రేషియా, డ్రిప్ పద్దతిలో చెట్లను పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ వాటిని విస్మరించిందన్నారు. అలాగే అనేక గీత సొసైటీల నుండి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు లక్షలాది



రూపాయలు వసూలు చేస్తున్నారని, దమ్ముంటే దానిపై విచారణ చేసి, అధి కారులు, అనధికారులు ఎవరెవరు ఎంత మామూళ్లు తీసుకుంటు న్నారో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓఆర్ ఆర్ వద్ద కల్లు దుకాణాలు ఎత్తివేయాలని చూస్తున్నారని, డిస్టిలరీ కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు.

# జర్నలిజం డిప్లొమా సప్లిమెంటరీ పరీక్షలు



**జూలై19,విజయవాడ:**పాత్రికేయులు, సాధారణ అభ్యర్థుల కోసం సి.ఆర్.మీడియా అకాడమి 2023-24సంవత్సరంలో నిర్వహించిన జర్నలిజం డిప్లొమా కోర్సు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తమ అభ్యర్థన మేరకు అంగీకరించిందని చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో కోర్సులో నమోదై,పరీక్షలురాసి ఉత్తీర్ణత సాధించలేని అభ్యర్థులకు మాత్రమే ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.గతంలో నిర్వహించిన నాలుగు పేపర్లకు పత్రికలకు రాయడం, ఎలక్ట్రానిక్ మీడియా నైపుణ్యాలు, కొత్త మీడియా,మీడియా చట్టాలు నైతికాంశాలు పేపర్లుకు సంబంధించి ఆగస్టు 11నుంచి14 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కాగోరే అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్ సైట్లో ఈ నెల 20 వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 310725 రూ.100 అపరాధ రుసుముతో 02.08.25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం యూనివర్సిటీ కల్పించిందనితెలిపారు. పరీక్ష రుసుము వెయ్యి రూపాయలు అభ్యర్థులు యూనివర్సిటీకి చెల్లించాల్సి వుంటుందన్నారు.





# ఉద్యాన శాఖలో 175 మంది విస్తరణాధికారుల నియామకం

**జూలై19,హైదరాబాద్ :** ఉద్యానవన శాఖను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 175 మంది ఉద్యానవన విస్తరణాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా 2026 మార్చి 31 వరకు రాష్ట్ర హార్టి కల్చర్ శాఖ డైరెక్టర్ నియంత్రణలో పనిచేయడానికి ఔట్సోర్సింగ్ ప్రతిపాదికన నియామకం చేపట్టారు. అత్యదికంగా భద్రాద్రి కొత్తగూడెంలో 13 మంది, ఖమ్మంలో 12, నల్లగొండ జిల్లాలో 11 మంది, రంగారెడ్డి జిల్లాలో 10, వికా రాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలో 07 గురిని నియమించారు. వీరికి నెలకు రూ. 22,750 వేతన ఇవ్వనున్నట్లు ప్రభుత్వం సాధారణ పోస్టులు భర్తీ చేసేవరకు వారే విధుల్లో ఉంటారని వెల్లడించింది.విస్తరణ అధికారి కాగా ఉద్యాన శాఖలో, సాగులో శాస్త్ర సాంకేతిక మెలకువలు, సలహాలు సూచనలను ఇవ్వడానికి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో వ్యవసాయ విస్తరణ అధికారిలాగా ఉద్యాన విస్తరణ అధికారి లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 175 మంది ఉద్యాన విస్తరణ అధికారులల్లో చాలా తక్కువ మంది క్వాలిఫైడ్ వాళ్ళు ఉన్నారు. ఆ విధంగా కాకుండా ఉద్యాన విశ్వవిద్యాలయం డిప్లమా, ఉద్యాన డిగ్రీ చదివిన విద్యార్థులకు



అవకాశం కల్పిస్తే అటు ఉద్యాన రైతులకు,ఉద్యాన పట్టభద్రు లకు లాభం చేకూర్చి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని అ శాఖ ఉద్యోగవర్గాలు సూచిస్తున్నాయి.

# ఎప్ సెట్లో 77,561 సీట్లు భర్తీ5493 సీట్లు ఖాళీ




>> మార్పులు చేసుకున్నారు.మొదటి విడతలో దీంతో మొదటి విడత సీట్ల కేటాయింపు శుక్రవారం చేశారు. ఎపి సెట్ కౌన్సెలింగ్లో భాగంగా ఈనెల 7తోనే స్లాట్ బుక్ చేసుకునే గడువు ముగియడంతో గడువులోపుగా 97,533 మంది స్లాట్ బుక్ చేసుకున్నారు. వారికి ఈ నెల 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషనన్ను నిర్వహించగా 95,256 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్కి హాజరయ్యారు. వారిలో 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారు మొత్తం 56,63,308 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రాష్ట్రంలో 83,054 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో మొదటి విడతలో 77,561 సీట్లను కేటాయించారు. మరో 5493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్ల కేటాయింపులో ఒక గవర్నమెంట్ కాలేజీ లో 195 సీట్లు ఉండగా, 94 సీట్లను(48.20శాతం) కేటాయించారు. 20 యూనివర్సిటీ కాలేజీల్లో 6108 సీట్లు అందుబాటులో ఉండగావాటిలో 5151 సీట్లను(84.30శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1367 సీట్లు ఉంటే వాటిలో 1357 సీట్లను (99.20శాతం) కేటాయించారు. 149 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 75,384 సీట్లు అందుబాటులో ఉండగా 70,959 సీట్లను(94.10శాతం) కేటాయించారు.కౌన్సెలింగ్ ప్రక్రియ మొత్తం 172 కాలేజీల్లో 83,054 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 77,561 సీట్లను (93.30శాతం) కేటాయించారు. మరో 5493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 16,793 మందికి సీట్లు కేటాయించ లేదని అధికారులు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 6083 మందికి సీట్లను కేటాయించారు. 82 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. వాటిలో 6 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా 76 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. జూన్ 28 నుంచే ఎప్ సెట్2025 కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 10 వరకు కొనసాగింది. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు నేటి(జులై18) నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని శ్రీదేవసేన తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు ఆయా కాలేజీల్లో నేరుగా చేరాల్సి ఉంటుందని ప్రకటించారు.బ్రాంచ్ వారీగా సీట్లను పరిశీలిస్తే. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచ్లో కలిపి కన్వీనర్ కోటాలో 80, 054 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటి సీట్లు 58,742 సీట్లు ఉంటే వాటిలో మొదటి విడతలో 57,042 సీట్లను కేటాయించారు. మరో 1700 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 97.11 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో 16,112 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 14,054 సీట్లను కేటాయించారు. మరో 2058 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 87.23 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. కోర్ ఇంజనీరింగ్ కోర్సులైన సివిల్ అండ్ మెకానికల్ సీట్లకి సంబంధించి 7100 సీట్లు అందుబాటులో ఉంటే, అందులో 5632 సీట్లను మొదటి విడతలో కేటాయించగా.. మరో 1468 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 79.32 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల కి సంబంధించి 1100 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 833 సీట్లను కేటాయించగా ఇంకా 267 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 93.39 శాతం సీట్లను కేటాయించారు. మొత్తం కన్వీనర్ కోటాలో 83,054 సీట్లకు గానూ 77,561 సీట్లను(93.39 శాతం) మొదటి విడతలోనే కేటాయించారు. కేటగిరీ వారీగా సీట్ల కేటాయింపు..ఓసీలో 8020 మంది బాలురు, 7450 మంది బాలికలకి సీట్లను కేటాయించారు. బిసిఎలో 3096 మంది బాలురు, 2768 బాలికలు, బిసిబిలో 8301 మంది బాలురు, 7596 మంది బాలికలు, బిసిసిలో 226 మంది బాలురు, 140 మంది బాలికలు, బిసి డిలో 7002 మంది బాలురు, 6476 మంది బాలికలు, బిసిఈలో 3811 మంది బాలురు, 1671 మంది బాలికలు ఉన్నారు. ఎస్సీ1లో 250 మంది బాలురు, 144 మంది బాలికలు, ఎస్సీ2లో 4035 మంది బాలురు, 3807 మంది బాలికలు, ఎస్సీ3లో 2482 మంది బాలురు, 2365 మంది బాలికలు, ఎస్టీలో 4701 మంది బాలురు ఉండగా, 3220 మంది బాలికలు ఉన్నారు.

# భారత్, పాక్ యుద్ధాన్ని ఆపినట్లు మరోసారి ట్రంప్ గొప్పలు

**అమెరికా, జూలై 19 :** భారత్‌పాకిస్థాన్ల మధ్య యుద్ధాన్ని ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి గొప్పలు చాటుకున్నారు. దీనిపై ఇప్ప టికే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, విదేశీవ్యవహారాల మంత్రి జైశం కర్ వివరణ ఇచ్చారు. యుద్ధాన్ని ఆపిన విషయంలో ట్రంప్ ఘనత ఏమీ లేదని స్పష్టం చేశారు. అయినా కూడా ట్రంప్ పదేపదే తన గొప్పలు గురించి మీడియా సమావేశంలో చెప్పడం గర్హనీయం. అంతేకాదు ట్రంప్ మరింత ముందుకు వెళ్తూ, మేం చాలా యుద్ధాలను ఆపాం, ఆ యుద్ధాలు చిన్నవేమీ కావు, ఇండియా, పాకిస్థాన్ల మధ్య కొనసాగుతున్న విభేదాలు తీవ్రమైనవి, ఆ సమయంలో విమానాలను కూల్చివేశారు, ఐదు జెట్లు కూలిపోయాయని నేను అనుకుంటున్నా అని అన్నారు. అంతేకాదు ఇవి అణ్వాయుధ సామర్థ్యం గల దేశాలు. ఒకదానిపై ఒకటి దాడులు చేస్తున్నాయి, ఇవి కొత్తరకతం యు ద్ధాలు అని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదు ఇటీవల భారత్‌అమెరికాలమధ్య వాణిజ్య ఒప్పందాలలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్థాన్ విషయా నికొస్తే మరోవారం ఆలస్యం అయితే అణ్వాయుధ యుద్ధం జరిగేదని ట్రంప్ చెప్పుకొచ్చారు. అలా జరగకుండా ట్రేడీల్ చేశామన్నారు. రెండుదేశాల మధ్య యుద్ధాన్ని ఆపినట్లు ట్రంప్ ఈనెల 14న అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత మే10న ఇరుదేశాలు కాల్పుల వవిరమణకు అంగీకరించాయి. ట్రంప్ వాదనను భారత్ మొదటి నుంచి ఖండిస్తూనే వస్తున్నది. రెండుదేశాల సైనిక కార్యకలాపాల అధికారుల మధ్య జరిగిన చర్చల ద్వారానే ఈ విరమణ ఒప్పందం జరిగినట్లు భారత్ స్పష్టం చేస్తోంది. భారత దేశానికి మధ్య వర్తిత్వాన్ని అంగీకరించలేదని ఖరాఖండిగా చెప్పింది.



# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అమెరికా బోర్డు అభిప్రాయం ఏంటి?

**అహ్మదాబాద్ ప్లేన్ క్రాష్ :** అహ్మదాబాద్ విమానం కూలిన ఘటనలో దర్యాప్తు వేగవంతంగా జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే,ఈ ప్రమాదానికి కారణం చెప్పేందుకు సమయం పడుతుంది. ఇదే విషయాన్ని అమెరికా బోర్డు స్పష్టంచేస్తున్నది. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటే అవుతుందని యూఎస్ నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్(ఎన్డీఎస్బీ) అభిప్రాయపడింది. ఇంధన స్విచ్లను కెప్టెన్ ఆఫ్ చేయడమే,ప్రమాదానికి కారణమని వస్తున్న వార్తన నేపథ్యంలో సేఫ్టీబోర్డ్ ఈ వ్యాఖ్యలు చేసింది. ఏడాది సమయం పట్టే అవకాశం? ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై ఎన్టీఎస్బీతో కలిసి భారత ఎయిర్క్రాఫ్ట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో విమాన ప్రమాదానికి గల కారణాలపై అప్పుడే ఒక,నిర్ణయానికి రావొద్దని ఏఏఐబీ, ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్బెల్ విల్సన్ ప్రజలను కోరారు. తుది నివేదిక,వచ్చేందుకు ఒక ఏడాది లలేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని స్పష్టం చేశారు. ప్రాథమిక నివేదిక ప్రకారం.. బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ టేకాఫ్ అయిన వెంటనే అందులోని రెండు ఇంధన నియంత్రణ స్విచ్లు 'కటాఫ్'మోడ్లోకి వెళ్లిపోయాయి. ఫలితంగా ఇంజిన్లలో ఇంధనం నిండుకుంది. ఇది జరిగిన పది సెకన్లలోనే,విమానం ప్రమాదానికి గురైంది. కాక్పిట్ వాయిస్ రికార్డును బట్టి ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందన్ మరో కెప్టెన్, సుమీత్ సభర్వాల్‌తో మాట్లాడుతూ ఇంధన స్విచ్లు కటాఫ్మోడ్లోకి ఎందుకు వెళ్లాయని ప్రశ్నించాడు. దానికి ఆయన నాకు తెలియదు అని సమాధానం ఇచ్చాడు.



# ఫిష్ వెంకట్ మృతికి కారణం ఇదే !

**టాలీవుడ్‌లో, జూలై 19 :** ప్రముఖ తెలుగు హాస్యనటుడు ఫిష్ వెంకట్ మృతి చెందారు. గత నెల రోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, చికిత్స ఫలించక శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఫిష్ వెంకట్ అనేక చిత్రాలలో తన దైన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆయన మరణం చిత్ర పరిశ్రమ సర్కిల్స్ లో తీవ్ర విషాదాన్ని మిగిలించింది. కిడ్నీ మార్పిడికి 50 లక్షలు అవసరం – ప్రభుత్వం భరోసా వెంకట్ ఆరోగ్యం క్షీణించడంతో డాక్టర్లు రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయడం లేదని తెలిపారు. వెంటనే మార్పిడి చేయాల్సి ఉంటే దాదాపు రూ. 50 లక్షలు ఖర్చవుతుందని వెల్లడించారు. మంత్రి వాకిటి శ్రీహరి వెంకట్‌ను పరామర్శించి, చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు కూడా ఆర్థికంగా సాయం చేశారు. కిడ్నీ దాత దొరకక మృతి –కుటుంబంలో విషాదం అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ కిడ్నీ దాత దొరకకపోవడంతో వెంకట్ ఆరోగ్యం మరింతగా క్షీణించింది. వైద్యం అందించినా, పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఆయన మృతిచెందారు. ఫిష్ వెంకట్ కుమార్తె మీడియాతో మాట్లాడుతూ, చివరి వరకూ ఆశ వదలలేదు.. కానీ కిడ్నీ దాత లభించక మేము ఆయనను కోల్పోయాం," అని కన్నీటి శబ్దంలో చెప్పారు. అభిమానుల మధ్య చిరస్మరణీయమైన నటుడిగా ఆయన పేరెన్నిక పొందారు.



# షో ఆఫ్ వద్దు.. అవసరాలకే పరిమితం.. బఫెట్

**వారెన్ బఫెట్ గురించి పరిచయం అక్కర్లేదు.** డబ్బు ఎలా సంపాదించాలి అనేది కాదు, ఎలా ఖర్చుపెట్టాలి, సంపాదించిన డబ్బుతో మరింత ధనవంతులుగా ఎలా కాగలరో ఇలా ఒక్కటేమిటీ ఆర్థిక సలహాలు అంటే బఫెట్ నుంచే నేర్చుకోవాలి. ఆర్థిక సలహా పితామహుడిగా కూడా ఈయనను ముద్దుగా పిలుస్తూ కొనియాడు తుంటారు. పొదుపు, మదుపు గురించి ఆయన చెప్పిన సూత్రాలు ఆచరణీయం. మదుపుపై 5 సూత్రాలు చెప్పారు. అవి ఏమిటో గమనిద్దాం. కారు అవసరమే కాని తప్పనిసరికాదు కొందరికి కారు అవసరం అయితే మరికొందరికి కాదు వాడడం తమ హోదాకు చిహ్నంగా భావిస్తారు. చాలా మంది తమవద్ద తగినంత డబ్బు లేకపోయినా ఈఎంఐ ద్వారా కారు కొనుగోలు చేస్తుంటారు. ఇది సరైంది కాదని బఫెట్ అభిప్రాయం. మనం పెట్టుబడులు ఎప్పుడూ వస్తువు విలువ పెంచేలా ఉండాలని అంటారు. లాటరీ ఊబిలాంటిది లాటరీ.. ఆన్లైన్ గేమ్లతో అనేకులు తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారు. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. అయితే అదృష్టం ఆధారంగా నడిచే ఇలాంటి వాటి జోలికి అసలు వెళ్లవద్దని బఫెట్ సలహా. ప్రత్యేకంగా యువత ఈ మాయలో నుంచి బయటికి రావాలని కోరుతున్నారు. లక్ అనేది లక్షలో ఒకరికి మాత్రమే వస్తుందని, ఆ చట్రంలో ఇరుక్కుంటే పోగొట్టుకోవడం తప్ప వచ్చేది ఉండదని బఫెట్ ఉద్దేశం. తెలియని పథకాల్లో పెట్టుబడులు వద్దు మీకు తెలియని వాటిపై స్నేహితుల కోసం పెట్టుబడులు అసలు పెట్టవద్దని ఈ పెద్దాయని సూచన. ఎక్కువ లాభం వంటి పదాలు వినేందుకు బాగానే ఉన్నా.. వాటిలో అంతేస్థాయిలో రిస్క్ దాగి ఉందని గ్రహించాలి అంటారు. క్రెడిట్కార్డులు కత్తిలాంటివి క్రెడిట్ కార్డు రెండువైపులా పదునుగల కత్తిలాంటిది అంటారు బఫెట్. వీటి వాడకంలో చాలాజాగ్రత్తగా ఉండాలి. లేకపోతే అప్పులు మిమ్మల్ని వేధిస్తాయి. క్రెడిట్ కార్డు ద్వారా అధిక ఖర్చులు చేస్తుంటే.. మీరు ఇబ్బందులో పడేందుకు ఎక్కువ టైమ్ పట్టదు అంటున్నారు వారెన్ బఫెట్. ఇల్లు విలాసవంతానికి కాదు అది అవసరం.. సొంతిల్లు కల ప్రతివారికీ ఉంటుంది. సొంతింట్లో నివసించడంలో ఉండే సంతృప్తి వేరు. అయితే, డబ్బులున్నాయి కదాని 2బీహెచ్కె కొనుగోలు చేయాల్సి నచోట 4వాచ్ అతీసుకోవడం అర్థం లేదంటారు బఫెట్. అవసరానికి మించి ఇంటిని కొనుగోలు చేస్తే ఈఎంఐ, ట్యాక్సులు ఇలాంటివి చాలానే ఉంటాయి. జాగ్రత్త..



# అమెరికాలో భారీగా తగ్గిన భారతీయ విద్యార్థుల సంఖ్య!



**జూన్ 19 న :** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య ఈసారి గణనీయంగా తగ్గింది. దీనికి ప్రధాన కారణం ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న కఠిన వీసా విధానాలేనని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని విద్యా సలహాదారుల మాటల ప్రకారం, అమెరికా వెళ్లే స్టూడెంట్ల సంఖ్యలో 70 శాతం వరకు పడిపోయింది. ప్రస్తుతం వీసా అపాయింట్‌మెంట్ స్లాట్‌లు అందుబాటులో లేకపోవడం, వీసా తిరస్కరణలు భారీగా పెరగడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమయానికి చాలామంది విద్యార్థులు వీసా ఇంటర్వ్యూలు పూర్తిచేసుకుని, అమెరికా ప్రయాణానికి సిద్ధంగా ఉండేవారు. కానీ ఇప్పుడేమిటంటే.. ప్రతి రోజు స్లాట్ వస్తుందే అతి స్పష్టత లేదు – విద్యార్థుల భయం పెరిగింది అమెరికా అధికారులు దశలవారీగా స్లాట్‌లు విడుదల చేస్తామని చెబుతున్నప్పటికీ, ఎలాంటి స్పష్టత లేకపోవడం వల్ల విద్యార్థులు గందరగోళానికి లోనవుతున్నారు. స్లాట్ బుక్ చేసిన వాళ్లే కన్ఫర్మేషన్ పొందలేకపోతున్నారు," అని విండో ఓవర్సీస్ కన్సల్టెన్సీకి చెందిన అంకిత్ జైన్ వివరించారు. అందుకే కొంతమంది విద్యార్థులు అమెరికా బదులు ఇతర దేశాలను ఎంచుకోవడం ప్రారంభించారు. ఇలా ఉంటే నేను ఏడు నెలల సమయాన్ని కోల్పోతాను. అందుకే దరఖాస్తు వెనక్కి తీసుకున్నాను," అని ఓ విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం అతను ఆటోమోటివ్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ కోసం జర్మనీని ఎంచుకున్నాడట. యూరప్‌కు మారుతోన్న ఫోకస్ గత ఏడాది భారత్ నుంచి 3.3 లక్షల మంది విద్యార్థులు అమెరికా వెళ్లగా, ఇప్పటి పరిస్థితులు భిన్నంగా మారాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, 2024 జనవరి నాటికి 11.6 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యలో చేరారు. ఈ క్రమంలో, అమెరికా స్థానంలో యూరప్ ఇప్పుడు కొత్త గమ్యంగా మారుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. వీసా చికాకులు విద్యార్థుల కలల మీద నీళ్లు చల్లుతున్నాయి. అమెరికా మరిచి, విద్యార్థులు ఇతర దేశాల్లో అవకాశాలను అన్వేషిస్తున్నారు. ఇది విద్యావలసల దిశను కొత్తగా మలుస్తోంది.

# హెచ్‌ఐర్ మేనేజర్ తో సరసాలు..

**సరసాలు.. రోమాన్స్ కు కూడా ఒక పద్ధతి ఉంటుంది.** ఎక్కడ పడితే అక్కడ.. ఎవరూ లేరనుకుని శృతి మించితే తప్పదు వేటు అని నిరూపించింది ఈ ఘటన. దీనికి సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అమెరికాకు చెందిన ఆస్ట్రోనామర్ కంపెనీ సీఈవో ఆండీ బైరనైపై వేటు పడింది. కోల్డ్ ప్లే కన్సర్ట్ ప్రోగ్రామ్లో ఆ కంపెనీకి చెందిన హెచ్‌ఐర్ మేనేజర్తో అతను రోమాన్స్ చేస్తూ కనిపించాడు. ఆ వీడియో కాస్త వైరల్ కావడంతో కంపెనీ ఈ అంశాన్ని సీరియస్గా తీసుకున్నది. బోసన్లో జరుగుతున్న మ్యూజిక్ షో సమ యంలో ఆస్ట్రోనామర్ కంపెనీకి చెందిన సీనియర్ ఉద్యోగులు ఫుల్ రోమాన్స్ మూడ్లో ఉన్నారు. తన్మయత్వంతో ఊగిపోయిన ఇద్దరూ.. కంపెనీలో చీఫ్ పీపుల్స్ ఆఫీసర్లో పనిచేస్తున్న క్రిస్టిన్ కాబటన్ను గట్టిగా హత్తుకుని సీఈవో ఆం డీ బైరన్ నృత్యం చేశారు. ఎంతగా అంటే ఈలో కాన్ని మర్చిపోయి, తన్మయత్వంతో.. ఆప్యాయ తతో ఊగిపోయారు. కన్సర్ట్ షోకు చెందిన లై ట్లు వారిపై ఫోకస్ చేయగానే ఆ జంట హఠా త్తుగా విడిపోయారు. ఒకరి నుంచి ఒకరు దూర ం వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ ఘటన కాస్త సోషల్ మీడియా లో వైరల్ కావడంతో సదరు కంపెనీ చర్యలకు దిగింది. సీఈవో ఆండీ బైరన్ను సస్పెండ్ చేస్తూ లీవ్ మీద పంపించింది.



# 30 ఏళ్ల వరకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదన్న శ్రీలీల

**నటిగా వెలుగొందుతున్న శ్రీలీల:** ప్రేమపై తన స్పష్టమైన అభిప్రాయం టాలీవుడ్‌లో అతి తక్కువ సమయంలో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న నటి శ్రీలీల తన నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. వరుస అవకాశాలతో పరిశ్రమలో దూసుకుపోతున్న ఈ యువ హీరోయిన్ ప్రస్తుతం బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. నటిగా అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, ప్రేమ, పెళ్లి అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు ప్రేమ, పెళ్లి గురించి ఆలోచించాల్సిన సమయం కాదు" ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రస్తుతం తాను 24 సంవత్సరాల వయసులోనే ఉన్నానని, తాను 30 ఏళ్లు వచ్చే వరకు పెళ్లి గురించి ఆలోచించబోనని స్పష్టంగా పేర్కొంది. తన ఫోకస్ మొత్తం సినిమా కెరీర్‌పైనే ఉందని, వ్యక్తిగత జీవితం గురించి తాను ప్రస్తుతం ఆలోచించడానికి సమయమే లేదని తెలిపింది. సినిమాల బిజీలో ఉండటం వల్ల ఎటువంటి రిలేషన్‌షిప్‌కి అవకాశం లేదని వివ రించింది. నిజంగా తాను ప్రేమలో ఉంటే, తన తల్లి ఎలా తనతో ఉండగలుగుతుందని ప్రశ్నిం చింది. తాను అమెరికా వెళ్లినప్పుడూ తన తల్లి తాను ఉంటుందని చెబుతూ, అలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడటం ఎలా సాధ్యమవు తుందనే సందేహాన్ని ఆమె వ్యక్తపరిచింది. ప్రేక్షకుల ప్రేమే నా లక్ష్యం" ప్రస్తుతం తన కెరీర్‌లో మంచి ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయని, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే తపనలో ఉన్నట్లు శ్రీలీల తెలిపింది. ప్రేక్షకులు తనపై చూపుతున్న అభిమానానికి న్యాయం చేయాలన్నదే తన ప్రాధాన్యత అని చెప్పింది. వ్యక్తిగత వియాల కన్నా ప్రొఫెషనల్ లైఫ్‌లో తన అభివృద్ధే ముఖ్యమని, సినీ ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలం నిలిచిపోవడమే తన లక్ష్యమని పేర్కొంది. తాను నటించే ప్రతి సినిమా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవాలని, నటిగా తాను మరింత మెరుగవ్వాలని సంకల్పించుకుంది. కెరీర్ పై గట్టి పట్టుదల..



# ఉగ్రదాడి.. అమెరికా నిర్ణయంపై హర్షం

**జమ్మూకాశ్మీర్‌లో,** ని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి 26మంది మరణించిన ఘటన విశ్వ వ్యాప్త సంచలన ఘటన. ఈ ఘటన తర్వాత భారత్ తన ప్రతీకార దాడులకు పాల్పడింది. పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ పేరుతో యుద్ధానికి దిగింది. ప్రస్తుతం రెండు దేశాలుకాల్పుల విరమణ ఒప్పందంలో ఉన్నాయి. అయితే తాజాగా ఈ దాడికి సంబంధించి అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దారుణానికి ఒడిగట్టినది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా అమెరికా గుర్తించింది. ఈ సంస్థ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తొయిబా ముసుగు సంస్థగా అమెరికా విదేశాంగ మంత్రి మర్కో రూబియో పేర్కొన్నారు. ఈ పరి ణామాన్ని భారత్ ప్రభుత్వం స్వాగతించింది. రెండు దేశాలమధ్య బల మైన సహకారం.. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికాల మధ్య బలమైన సహకారానికి మరో నిదర్శనమిది. ఉగ్రవాదాన్ని ఎంతమాత్రమూ సహిం చకూడదు అని విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. టీఆర్ఎఫ్ అధిపతి షేక్ సజ్జద్ గుల్ను పహల్గాం దాడికి ప్రధాన సూత్రధారిగా ఎన్ఐఏ గుర్తించింది. టీఆర్ఎఫ్ 2019లో ఆవిర్భవించింది. తొలుత ఆన్లైన్ సంస్థగా ప్రారంభమై, ఆరు నెలలు గడిచేసరికి లష్కరే తొయిబా సహా పలు సంస్థల ఉగ్రవాదులను చేర్చుకొని భౌతిక ముఠాగా రూపుదిద్దుకుంది. అమెరికా జాతీయ భద్రతా ప్రయో జనాలను కాపాడేందుకు, ఉగ్రవాదంపై పోరాడేందుకు, పహల్గాం దాడి కి న్యాయం చేయడానికి ట్రంప్ పిలుపు నిచ్చారు.పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, భారత్పై దాడులకు పాల్పడుతూ ఉంది. రెండుదేశాల మధ్య విభే ధాలు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి.



# 23 నుంచి పిఇసెట్ 2025 కౌన్సెలింగ్


**హైదరాబాద్, జూలై 19 :** రాష్ట్రంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిపిఈడి, డిపిఈడి కాలేజీల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్(పిఈ) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పిఈ సెట్ 2025 కౌన్సెలింగ్ ఈ నెల 23 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 14న జారీ చేయనున్నారు. ఎడ్ సెట్, పిఈ సెట్ల అడ్మిషన్ల కమిటీ సమావేశం కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాల కిష్టా రెడ్డి, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్య దర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తోపాటు అడ్మిషన్ల కమిటీ సభ్యులు హాజరయ్యారు. పిఇసెట్2025 కౌన్సెలింగ్లో భాగంగా ఈ నెలలో జారీ చేయనున్నారు. 14న నోటిఫికేషనను అభ్యర్థులు తమ వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవడానికి 23 నుంచి 29 వరకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషను నిర్వహించనున్నారు. స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ను ఈ నెల 25, 26 తేదిల్లో నిర్వహిస్తారు. కౌన్సెలింగ్కి అర్హుల వారి జాబితాను 30న ప్రకటిస్తారు. ఈ నెల 31, ఆగస్టు 1 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిం చారు. ఆగస్టు 2న వెబ్ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఆగస్టు 4న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థు లు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఆగస్టు 5 నుంచి 8 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. 11 నుంచి క్లాసులను ప్రారంభిం చనున్నట్టు అధికారులు తెలిపారు.

TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION

TG PECET-2025

# చైనాలో అల్జీమర్స్ సర్జరీపై నిషేధం

**చైనాలో జూలై 19 :** జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఆలోచనలలో గందరగోళం, రోజువారీ పనుల నిర్వహణలో సమస్యలు.. ఇవే ఆల్జీమర్స్ వ్యాధి లక్షణాలు. ఇది మానసిక నాడీ వ్యవస్థ క్రమంగా క్షీణించే రోగం. ప్రస్తుతానికి దీనికి శాశ్వత పరిష్కారం లేదు. కొన్ని మందులు మాత్రమే తాత్కాలిక ఉపశమనం ఇస్తాయి.చైనాలో ఇటీవలి కాలంలో ఎల్వీఏ సర్జరీ అనే పద్ధతి ఆల్జీమర్స్ చికిత్సగా బాగా ప్రాచుర్యం పొందింది. లింఫాటిక్ వేనస్ అనస్టోమోసిస్ పేరుతో ఈ సర్జరీని ప్రైవేటు ఆసుపత్రులు విస్తృతంగా వినియోగించాయి. అయితే దీనిపై జాతీయ ఆరోగ్య కమిషన్ తాజాగా నిషేధం విధించింది. సురక్షతపై ఆధారాలు లేవు – కమిషన్ హెచ్చరిక ఈ చికిత్స సురక్షితమా, సమర్థవంతమా అన్నది నిర్ధారించడానికి సరైన ఆధారాలు లేవని అధికారులు తేల్చారు. అందుకే అన్ని రాష్ట్రాల్లో ఉన్న వైద్యాధికారులకు ఎల్వీఏ చికిత్సను తక్షణం నిలిపేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.2019లో మొదలైన ఈ చికిత్సకు నాలుగేళ్లలో 382 ఆసుపత్రులు అనుసరించాయి. ఝెజియాంగ్ రాష్ట్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి దీనికి బీజం వేసింది. ఓ మైక్రోసర్జరీ నిపుణుడు మొదటిసారిగా ఇది ప్రవేశపెట్టాడు. ఆ తరువాత ప్రతి రాష్ట్రంలో దీన్ని అమలు చేశారు. వైరల్ అభిప్రాయాలు – నిపుణుల ఆందోళన 6080 శాతం రోగులకు ఇది పనిచేస్తుందని కొందరు వైద్యులు తెలిపారు. వారి అభిప్రాయాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కానీ అదే సమయంలో పలు వైద్య నిపుణులు దీని భద్రతపై గంభీర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది అధికారుల దృష్టికి వెళ్లి చర్యలకు దారితీసింది.ఇలాంటి వైద్య పద్ధతులు




ప్రజల ఆశలు రెప్పపాటు కాలంలో పెంచినా, శాస్త్రీయ ఆధారాలు లేకుండా అమలు చేస్తే ప్రమాదమే. చైనా ఈ చర్య ద్వారా ప్రపంచానికి ఒక సూచన ఇచ్చినట్లయింది.

# వచ్చేవారంలో మాల్దీవులకు పర్యటించనున్న మోదీ

**దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ** ఈనెల 23 నుంచి 26వరకు బ్రిటన్, మాల్దీవుల్లో పర్యటించ నున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. భారత్‌బ్రిటన్ వాణిజ్య ఒప్పందంపై జరిగే చర్చల్లో మోదీ పాల్గొంటారు. అనంతరం ఒప్పందంపై సంతకం చేయనున్నట్లు అధికారులు పేర్కొ న్నారు. అంతేకాక యూకే ప్రభుత్వంతో దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు తర్వాత జులై 25, 26వ తేదీలలో మాల్దీవులలో మోదీ పర్యటి స్తారు. మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా మోదీ హాజరు కానున్నారు. మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలతో : గత సంవ త్సరం మోదీ పై, లక్షదీపై పై మాల్దీవులు మం త్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాలమధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషల్మీడియాలో మాల్దీ వులపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయ్యాయి. అయిన విషయం తెలిసిందే. దీనిలో మాల్దీవులకు పర్యాటకుల సంఖ్య తగ్గింది. పర్యాటక రంగంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న మాల్దీవుల దేశానికి ఆర్థిక కష్టాలను ఎదుర్కొంది. అంతేకాక రెండుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు కూడా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం మోదీ ఆదేశ పర్యటన ద్వారా మళ్లీ దౌత్యసం బంధాలు మెరుగుపడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాయి.



# ఊపిరికి ఉరికాలుష్యం

**వాయు కాలుష్యం:** ఒకప్పుడు ఈ భూ ప్రపంచం పర్యావరణం కాలుష్యరహితంగా ఉండేవి. మదికి హాయిగొలిపే చల్లని గాలులతో, ఆహ్లాదకరమైన సహజసిద్ధమైన వాతావరణంలో, చక్కని పండు వెన్నెలలో ఆరు బయట అందరూ కబుర్లు చెప్పుకుంటూ నిదురించిన అలనాటి కాలం గతించింది. పెద్దలు చెప్పే కథలు వింటూ ప్రశాంతంగా నిద్దురలోకి జారిపోయి, వేకువజామున కోడికూతతో నిద్రమత్తు వదిలించుకుని, రెట్టించిన ఉత్సాహంతో పగలంతా పనిపాటలు చేసుకుంటూ శ్రమైక జీవన సమిష్టితత్వంలో అంతర్లీనంగా ఇమిడి ఉన్న మానసిక సౌందర్యంతో అరమరికలు లేని స్వచ్ఛమైన మనసులతో ఆరోగ్యంగా శత వసంతాలు జీవించి, పరిపూర్ణమైన సంతృప్తితో ఆనందమయ జీవితం గడిపి హాయిగా తనువు చాలించిన నాటి రోజులు నేడు కరువయ్యాయి. పక్షుల కిలకిల రావాలతో, పచ్చి బయళ్లలో చెంగున ఎగిరే లేగదూడల గంతులతో, పాలిచ్చే గోవులు తమ అందమైన దూడలను తమ నోటి స్పర్శతో ఆత్మీయంగా అపురూపంగా తాకుతూ, ప్రకృతి శోభను ఇనుమడించే అపురూప దృశ్యాలు, సూర్యోదయపు కాంతులు చెట్ల చిగురాలకుపై నున్న మంచు బిందువులను తాకి మిలమిల మెరుస్తూ, ప్రకృతి అందచందాలను ద్విగుణీకృతం చేసే కమనీయ దృశ్యాలను వీక్షించే అదృష్టానికి, ఆసక్తికి ఆస్వాదనకు వర్తమాన తరం బహు దూరంలో ఉంది. ప్రకృతి ఆరాధన తెలియని రోజులొచ్చాయి. ప్రకృతి పట్ల పూజ్య భావం నశించింది. పుడమి గర్భాన్ని చీల్చి, సహజ వనరులను వెలికితీసి, విచ్చలవిడిగా వినియోగిస్తూ, కాలుష్యాన్ని పెంచేస్తూ, పర్యావరణాన్ని నాశనం చేసి, రాబోయే తరాలకు శాపగ్రస్తమైన జీవితాలను అందించడం భావ్యమా? పర్యావరణాన్ని మనం చేజేతులా నాశనం చేస్తున్నాం. తత్ఫలితాన్ని కూడా అనుభవిస్తున్నాం. భౌగోళిక స్థితిగతులను బట్టి, పర్యావరణ సంబంధమైన మౌలిక పరిశీలనను బట్టి ఏయే కాలాల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో కూలంకషంగా అధ్యయనం చేసి కాల విభజన చేయడం జరిగింది. ఆయా మాసాల్లో వచ్చే ఋతువుల్లో వాతావరణ మార్పులు మన పెద్దలు చెప్పిన ప్రకారంగా తూచా తప్పకుండా జరిగేవి. ఖగోళ శాపాన్ని భూగోళ పరిస్థితులను సమన్వయపరచి, తమ శాస్త్ర విజ్ఞానాన్ని రంగరించి ఏయే ఋతువుల్లో ఏయే మార్పులు సంభవిస్తాయి? ఏ కాలంలో భూతలంపై ఎలాంటి శీతోష్ణ స్థితులు సంతరించుకుంటాయో తెలిపే పంచాంగంలోని విషయాలు యథాతథంగా జరిగేవి. ఏయే మాసాల్లో ఎండలు ఉంటాయి? ఏ కాలంలో చలి పెరుగుతుంది? ఏయే కాలాల్లో వర్షాల ఆగమనం జరుగుతుంది? కార్తెల ప్రభావం ఎలా విషయాలపై మన పెద్దలు చెప్పిన విషయాలు వివిధ వర్గాల ప్రజలకు మార్గ నిర్దేశనం చేసేవి. అయితే నేడు ఆ పరిస్థితులు మారిపోయాయి. మనుషులు మారతారు. కాలాలు, ఋతువులు మారబోవని మన పెద్దలు చెప్పిన మాటలు వర్తమానంలో ఎదురు తిరిగాయి. మనుషులతో పాటుగా కాలాలు కూడా మారిపోయాయి. ఋతువుల ధర్మం మారిపోయింది. కార్తెలు కూడా తమ గమనాన్ని మార్చుకుంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. గత కాలం నాటి అంచనాలు తలకిందులవుతున్నాయి.



# ర్యాగింగ్ రాక్షస క్రీడను నిరోధించలేమా?



**ర్యాగింగ్ :** ప్రాణనమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమకళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికైనా తీరుతుందా? ఇప్పటికైనా పాలకపెద్దలు ఆలోచించాలి. అలాగే దోషులపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ఇలా వేధించి ర్యాగింగ్ కు పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలను అందించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని కొంతవరకైనా నియంత్రించగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు అన్ని చట్టాలు, కమిటీలు, విచారణలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల చేతకాని తనానికి అమాయక విద్యార్థులు ఇలాగే బలైపోతూనే ఉంటారు. చట్టాలు ఉన్నాయి, కానీ అమలు లేదు ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు హెచ్చరించినా ర్యాగింగ్ రక్కసి దేశాన్ని వదిలి పెట్టడం లేదు. వికృతరూపం దాల్చింది. ఈ ర్యాగింగ్కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారు. ఇంతకాలంగా ఇంతగా కొనసాగుతున్న ర్యాగింగ్ కారకులపై ప్రభుత్వాలు పురనావృతం కాకుండా. పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నాయి. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువ అన్నట్టు నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. అందులోనూ నిందితుల్లో అధికశాతం రాజకీయ అండదండలు, లక్ష్మిప్రస న్నుల పుత్రులు కావడంతో అధికారులు వారి జోలికి వెళ్ల డానికి వెనుకాడుతున్నారనే ఆరోపణలకు జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీంతో ఏంచేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండా నిరాటంకంగా కొనసా గుతున్నది. దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో విశ్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఈ ర్యాగింగ్ ద్వారా అగమ్యగోచరం కాకుండా నిరోధించేందుకు దేశంలోని అనేక రాష్ట్రాలు స్పష్టమైన చట్టాలు చేశాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ విశ్వవిద్యాలయాల్లో నిధుల సంఘం ఎంతో కఠినమైన మార్గదర్శకాలు కూడా రూపొందించింది. అయినా ఏమాత్రం మార్పురాక పోగా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. ర్యాగింగ్ 20192021 మధ్యకాలంలో యుజిసికి అందిన ఫిర్యాదు లు తగ్గినట్లు కన్పించినా చట్టం, యుజిన్ నిబంధనలు కారణం కాదు. అది కేవలం కోవిడ్ ప్రభావంతో తగ్గినట్లు కచ్చితంగా చెప్పొచ్చు. కోవిడ్ శాంతించిన తర్వాత మళ్లీ 2022 నుంచి ర్యాగింగ్ విస్తరించడం ప్రారంభించింది. 2022లో యుజిసికి 1094 ఫిర్యాదులు అందగా, 2023 లో ఆసంఖ్య 1240కి పెరిగింది. ఆ తర్వాత సంవత్సరం అది ఏకంగా నలభైఐదు శాతానికి పెరిగినట్లు యుజిసి గణాంకాలే చెబుతున్నాయి. ఇప్పటివరకు దాదాపు మూడు వేల రెండు వందలకు పైగా ఫిర్యాదులు ర్యాగింగ్ నిరోధక కమిటీలకు అందాయి. ఇక సీనియర్ విద్యార్థులే కాదు కాలేజీల్లో జూనియర్లకు రక్షణ కవచంగా ఉండాల్సినకొందరు అధ్యాపకులు, సిబ్బందే కంచె చేను మేసినట్లుగా వ్యవహరిం చడం దురదృష్టకరం. గురువులే గారడీదారులైతే.. మొన్న ఒడిశాలోని బాలాసోర్లో ఉన్న ఫకీర్మోహన్ కాలేజీలో విద్యావిభాగం అధిపతి వేధింపులు తట్టుకోలేక ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. తనకు జరుగుతున్న వేధింపులను ఆమె కాలేజీ కమిటీకి పలుమార్లు ఫిర్యాదు చేసింది. అయినా ఆ ప్రొఫెసర్పై చర్యలు తీసుకో కపోవడంతో నేరుగా కాలేజీ క్యాంపస్కు వెళ్లిన ఆ విద్యార్థిని ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకున్నది. బాధి తురాలిని భువనేశ్వర్లోని ఎయిమ్స్కు తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. ఆ యువతి మృతిచెందినతర్వాత యుజిసి స్పందించి వాస్తవాలను బయటకు తీసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

# మహ్మద్ అజారుద్దీన్ ఇంట్లో భారీ చోరీ..

**భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ కుటుంబంలో చోరీ ఘటన కలకలం రేపింది.**

**జూలై 19 :** లోనావాలాలోని విలాసవంతమైన బంగ్లాలో దొంగతనం జరిగింది. దొంగలు బంగ్లాలో కొన్ని విలువైన వస్తువులు చోరీ చేసినట్లు తెలిసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, జులై 7 నుంచి 18 మధ్య బంగ్లా ఖాళీగా ఉన్నప్పుడు దొంగలు ఈ చోరీకి పాల్పడ్డారు. పుణె పోలీస్ సీనియర్ అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం, దొంగలు బంగ్లా వెనుక గోడకు ఉన్న జాలిని కోసి లోపలికి ప్రవేశించారు. దొంగలు ముందుగా మొదటి అంతస్తులోని గ్యాలరీకి ఎక్కి, ఆ తర్వాత కిటికీ గ్రిల్ ను బలవంతంగా తెరిచి లోపలికి చొరబడ్డారు. ఈ ఘటనలో దొంగలు రూ.50 వేల నగదు, దాదాపు రూ.7వేల విలువైన టీవీని దొంగిలించారు. మొత్తంగా దొంగలు దాదాపు రూ. 57,000 వరకు నష్టం కలిగించారు. గ్రామీణ పోలీసులు అంతే కాకుండా, దొంగలు ఇంటి లోపల ఉన్న వస్తువులకు కూడా నష్టం కలిగించినట్లు తెలుస్తోంది. బంగ్లాలో జరిగిన చోరీపై అజారుద్దీన్కు సన్నిహితుడైన మహ్మద్ ముజీబ్ ఖాన్ ఫిర్యాదు చేశారు. ముజీబ్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం, బంగ్లాలో ఎవరూ లేని సమయంలో అంటే జులై 7 నుంచి 18 మధ్య చోరీ జరిగింది. లోనావాలా గ్రామీణ పోలీసులు అజ్ఞాత వ్యక్తులపై బీఎన్ఎస్ సెక్షన్లు 331(3), 331(4), 305(ఎ), 324(4), 324(5) కింద కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు దొంగలించిన వస్తువులను స్వాధీనం చేసుకోలేకపోయారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ లను పరిశీలించి పోలీసులు నేరస్థులను పట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనితో పాటు చుట్టుపక్కల ప్రజలను కూడా విచారిస్తున్నారు.



# భాగ్యనగర్ అమ్మవార్లకు దుర్గమ్మ ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి :** తెలంగాణలో జరుగుతున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా శ్రీ భాగ్యనగర్ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల్లో కొలువైన అమ్మవార్లకు బెజవాడ దుర్గమ్మ వారి ఆషాడం సారె ను శుక్రవాం అందించారు. ఉప్పుగూడలోని శ్రీ మహంకాళీ దేవాలయం, లాల్దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళీ దేవాలయం, గౌలిపురాలోని శ్రీ మహంకాళీ దేవాలయం, సుల్తాన్ షాహీలోని జగదాంబ దేవాలయం, హరిబౌలి లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం, మీంఆల్మం డిలోని శ్రీ మహం కాళే శ్వర దేవాలయం అమ్మవార్లకు బెజవాడ లోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ ఆధ్వర్యంలో ఆషాడం సారెను తీసుకెళ్ళగా అక్కడ మేళతాళాలు మంగళ వాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతం పలికి ఆషాడం సారెను శ్రీ అమ్మవార్ల ముందుంచి పూజాదికాలు నిర్వర్తించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్, ఆలయ ప్రధానార్చకులు ఎల్ దుర్గాప్రసాద్, ఆర్ శ్రీనివాస శాస్త్రి, వేదపండితులు, ఎఇఓ డా కొచ్చెర్ల గంగాధర్, సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్, ఈఓ సిసి జయప్రకాష్, కార్యాలయ సిబ్బంది పునీత కుమార్ కె లీలా కృష్ణ బృందంకు మెమొంటో, శేషవస్త్రం, ప్రసాదాలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.





# హరి హర వీరమల్లు టికెట్ రేట్లు పెంపు



**సినిమా :** పవర్స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చారి త్రక చిత్రమైన హరిహర వీరమల్లు విడుదలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం, చిత్రబృందం పదిహేను రోజుల పాటు టికెట్ రేట్లను పెంచుకుని విక్రయించుకునే వెసులుబాటు కల్పించింది. టికెట్ ధరల పెంపు వివరాలు ప్రభుత్వం ఆమోదించిన టికెట్ రేట్లు ఇలా ఉన్నాయి : సింగిల్ స్క్రీన్లలో లోయర్ క్లాస్ టికెట్ ధర రూ.100, అప్పర్ క్లాస్ రూ.150 వరకు పెంచుకోవచ్చని తెలిపింది. ఇక మల్టీప్లెక్స్ లలో టికెట్ ధరను రూ.200 వరకు పెంచుకునే అవకాశం ఉంది. ఈ ధరలు సినిమాకు ఎదురైన భారీ అంచనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయించారని సమాచారం. ప్రేక్షకులు కూడా పవన్ సినిమా విషయంలో అధిక ధర చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు టికెట్ బుకింగ్ల నుంచే తెలుస్తోంది. ప్రీమియర్ షోలు, రిలీజ్ డేట్ సినిమా అధికారికంగా జూలై 24న థియేటర్లలో విడుదల కానుండగా, జూలై 23 రాత్రి ప్రీమియర్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతిచ్చినట్లు సమాచారం. ఇది గతంలో బాహుబలి తర్వాత మొదటిసారి ఈ స్థాయిలో ఒక భారీ సినిమాకు ముందస్తు ప్రదర్శనలు నిర్వహించేందుకు అనుమతి లభించిన సందర్భం కావడం గమనార్హం. పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఈ వార్త కొత్త రాత్రి ప్రీమియర్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతిచ్చినట్లు సమాచారం. ఇది గతంలో బాహుబలి తర్వాత మొదటిసారి ఈ స్థాయిలో ఒక భారీ సినిమాకు ముందస్తు ప్రదర్శనలు నిర్వహించేందుకు అనుమతి లభించిన సందర్భం కావడం గమనార్హం. పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఈ వార్త కొత్త ఉత్సాహాన్ని తీసు కొచ్చింది.

# రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలను పెంచుతున్న కేంద్రం : శ్రీనివాసరావు

**విజయవాడ :** పోలవరం బనకచర్లపై ప్రాజెక్టై ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం కేంద్ర ప్రభుత్వ శల్యసారథ్యంతో జలవివాదాలను మరింత జటిలం చేసే విధంగా వుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ కేంద్ర జలవనరులశాఖ మంత్రి సిఆర్ పాటిల్ సమక్షంలో జరిగిన సమావేశం బనకచర్ల ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించకపోగా, గోదావరి, కృష్ణా నదీ జలాల వివాదాల తేనెతుట్టేను కదల్చే విధంగా వుందని రాష్ట్ర కమిటీ అభిప్రాయపడిందని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నదానికి భిన్నంగా ఏమి జరిగినా అది రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం చేస్తుంది. ఈ కమిటీ ఆ నిర్ణయానికి లోబడి వ్యవహరించాలి అని ఆయన కోరారు. తక్షణం అఖిలపక్ష సమావేశం వేసి ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ వివరాలను, నిపుణుల కమిటీ విధివిధానాలను ప్రజలకు స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.82 వేల కోట్ల ప్రతిపాదనలతో బనకచర్ల ప్రాజెక్టు ను మూడు సంవత్సరాల్లో నిర్మిస్తామని కూటమి ప్రభుత్వం గత కొన్ని నెలలుగా పెద్దఎత్తున హడావుడి చేస్తున్న అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వ జోక్యం ద్వారా పరిష్కరించుకోనున్నట్లు మీడియాలోనూ వార్తలు వచ్చాయని, ఈ సమావేశంలో అదికూడా చర్చకు రాలేదని తెలిపారు. కృష్ణా జలాల విషయంపై తెలంగాణ ప్రభుత్వం చాలా కాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, ఈ నీటిలో తనకు సగభాగం కావాలని డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి పేరుతో కనిష్ట నీటిమట్టానికంటే దిగువనున్న నీటిని కూడా తెలంగాణ ప్రభుత్వం తోడేస్తుందని మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కూడా విమర్శించిందని తెలిపారు. గోదావరి వరద జలాలను మళ్లించి రాయలసీమలో సాగునీటి వనరులను పెంచడంతో పాటు, కృష్ణా ఆయకట్టు స్థిరీకరణకు పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతూ వచ్చిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. బనకచర్ల భారమని దానికంటే ముందు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ కూడా బనకచర్ల ప్రాజెక్టు అసాధ్యమని తేల్చిందని వివరించారు.



# పోలవరం ఎత్తు కుదించి జగన్ తప్పు చేసాడు

**విజయవాడ :** పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికీ మాజీ సిఎం జగన్దేనని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. భారతీయ జనతాపార్టీ కి అమ్ముడుపోయి మోడీ కోసం పోలవరం ప్రయోజనాలు తాకట్టు పెట్టి, ఇప్పుడు ప్రాజెక్ట్ ఎత్తు పెంచాలని జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎక్స్" వేదికగా ఆమె విమర్శించారు. పోలవరం నీటి నిల్వ సామర్థం వైఎస్సార్ కుమారుడై ఉండి ఐదేళ్ళ వైకాపా పాలనలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? వైఎస్ ఆశయ సాధకుడివైతే పోలవరం ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థం 41.15 మీటర్లకు కుదించిన పాపం మీ ప్రభుత్వానిది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం బనకచర్ల ప్రయత్నాలు ఆపి, ముందు పోల వరం ప్రాజెక్టు సంగతి తేల్చాలి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్వహించాలిఅని షర్మిల డిమాండ్ చేశారు.



# యార్క్షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ నుంచి వైదొలిగిన రుతురాజ్ గైక్వాడ్



**రుతురాజ్ గైక్వాడ్ :** భారత క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ అయిన రుతురాజ్ గైక్వాడ్, వ్యక్తిగత కారణాలతో యార్క్షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ తో తన ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని యార్క్షైర్ క్లబ్ 2025, జూలై 18న విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ఇండియా ఏ జట్టు మాజీ కెప్టెన్ రుతురాజ్, జులై 22న సర్రే జట్టుతో జరగనున్న తన మొదటి కౌంటీ మ్యాచ్లో బరిలోకి దిగుతాడని చాలా మంది ఆశించారు. అయితే రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లాండ్ కు రాలేదని యార్క్షైర్ కౌంటీ ధ్రువీకరించింది. వ్యక్తిగత కారణాల వల్ల రుతురాజ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రుతురాజ్ గైక్వాడ్ ఆకస్మికంగా వైదొలగడానికి గల సరైన కారణం ఇప్పటివరకు వెల్లడి కాలేదు. రుతురాజ్ గైక్వాడ్ వైదొలగడంపై యార్క్షైర్ జట్టు ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్గ్రా తన నిరాశను వ్యక్తం చేశాడు. ప్రత్యామ్నాయ ఆటగాడిని ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్గ్రా మాట్లాడుతూ, దురదృష్టవశాత్తు రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో ప్రస్తుతం రావడం లేదు. ఈ సీజన్లో రుతురాజ్ మా జట్టులో ఉండడకపోవడం నిరాశ కలిగిస్తుంది. అతను వైదొలగడానికి గల కారణాన్ని నేను చెప్పలేను. కానీ అంతా సవ్యంగా జరుగుతుందని ఆశిస్తున్నాము. రుతురాజ్ బదులుగా ప్రత్యామ్నాయ ఆటగాడిని బరిలోకి దింపగలమా అనేది పరిశీలిస్తున్నాం. కానీ మ్యాచ్కు ఇంకా రెండు లేదా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకోవడం కష్టం." అని వెల్లడించాడు. రుతురాజ్ గైక్వాడ్ యార్క్షైర్ జట్టు తరపున ఐదు ఫస్ట్క్లాస్ మ్యాచ్లలో, లిస్ట్ ఏ మ్యాచ్లలో ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. అధికారిక మ్యాచ్లోనూ అంతకుముందు ఐపీఎల్ 2025 టోర్నమెంట్ ప్రారంభంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహించిన రుతురాజ్ మోచేతి గాయం కారణంగా టోర్నమెంట్ మధ్యలో వైదొలిగాడు. ఏప్రిల్ 8 తర్వాత అతను ఏ అధికారిక మ్యాచ్లోనూ ఆడలేదని గమనార్హం. ఇటీవల భారత ఏ జట్టుతో ఇంగ్లాండ్కు పయనమైన రుతురాజ్ గైక్వాడ్ అక్కడ ప్రాక్టీస్ మ్యాచ్లలో పాల్గొన్నాడు. అయినప్పటికీ, అనధికారిక టెస్ట్ సిరీస్లలో అతను బరిలోకి దిగలేదు. అతని కౌంటీ మ్యాచ్లో పాల్గొనడం అతని క్రికెట్ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారుతుందని ఆశించగా, ఈ ఆకస్మిక వైదొలగడం అతని అభిమానులలో తీవ్ర నిరాశను కలిగించింది.

# వార్ 2 ట్రైలర్కు సిబిఎఫ్సి గ్రీన్ సిగ్నల్



**వార్ 2 ట్రైలర్ :** బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ సూపర్స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ వార్ 2 ట్రైలర్కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఆమోదం లభించింది. 2 నిమిషాల 39 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్కు గీ/తి (16+) సర్టిఫికేట్ జారీ చేయడం జరిగింది. ఈ ఆమోదంతో, ఈ ట్రైలర్ను వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచనుందని మేకర్స్ భావిస్తున్నారు. స్పై యూనివర్స్ లో ఆరో చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా, అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఆగస్టు 14, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రంలో హృతిక్ రోషన్ తన ఐకానిక్ పాత్ర కబీర్గా తిరిగి కనిపించనుండగా, జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్లోకి ప్రతినాయకుడి పాత్రతో అడుగు పెడుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ, కియారా అద్వానీ కీలక పాత్ర ఈ చిత్రం జూనియర్ ఎన్టీఆర్కు బాలీవుడ్లో తొలి అడుగుగా గుర్తించబడుతోంది. ఆర్ఆర్ఆర్తో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఎన్టీఆర్, ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో తన సత్తా చాటనున్నారు. హృతిక్ రోషన్తో ఆయన స్క్రీన్పై ఢీకొనే సన్నివేశాలు సినిమాలో హైలైట్గా నిలవనున్నాయి. అలాగే, కియారా అద్వానీ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుంది, ఆమె పాత్ర కథలో ఎలాంటి ట్విస్ట్లను తీసుకువస్తుందనేది ఆసక్తికరంగా ఉంది. శ్రీనీ స్పై యూనివర్స్ కు చెందిన వార్ (2019), పఠాన్, టైగర్ సిరీస్లతో పోలిస్తే, వార్ 2 మరింత భారీ స్థాయిలో రూపొం దుతోంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం, హృతిక్ఎన్టీఆర్ లాంటి స్టార్ల కాంబినేషన్, హైఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించే అవకాశం ఉంది.

# సైబర్ క్రైమ్స్ పై మరింత కఠిన చట్టాలు

**విజయవాడ :** సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయపడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆదేశాల మేరకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ క్రైమ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతో మంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు ఆయన తెలిపారు.



# వాల్ స్ట్రీట్ జర్నల్పై పరువునష్టం దావా వేసిన ట్రంప్

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వాల్ స్ట్రీట్ జర్నల్,**

**జూలై 19 :** దాని పేరెంట్ కంపెనీ డౌ జోన్స్ వాటి ఓనర్ రూపర్ట్ మర్డోచ్ పై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో ట్రంప్ దాదాపు 10 బిలియన్ పరిహారం డిమాండ్ చేశారు. ఎప్స్టిన్కు రాసిన లేఖపై వచ్చిన వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ఆయన ఖండించారు. ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టిన్తో ట్రంప్కు సంబంధాలు ఉన్నాయని, గతంలో ట్రంప్ అతనికి ఓ వ్యంగభరిత శృంగార లేఖను రాసినట్లు ఆ కథనంలో పత్రిక పేర్కొన్నది. అయితే ఆ లేఖా కథనాన్ని తప్పుపట్టిన ట్రంప్.. ఆ పత్రికపై చర్యలకు పూనుకున్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్ పేరెంట్ కంపెనీ డౌ జోన్స్తో పాటు దాని ఓనర్ 10 బిలియన్ డాలర్ల పరువు నష్టం సుమారు 10 బిలియన్ డాలర్ల పరువు నష్టం కేసును ట్రంప్ ఫైల్ చేసినట్లు తెలుస్తోంది. ఎప్స్టీన్ 50వ బర్త్డే సందర్భంగా ట్రంప్ ఆ లేఖ రాసినట్లు ఆ కథనంలో తెలిపారు. దాంట్లో ట్రంప్ సంతకం కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. కానీ ఆ లేఖ అవాస్తవమని ట్రంప్ వెల్లడించారు. ఆ లేఖలో ఉన్న భాష, పదాలు తాను వాడేవి కాదన్నారు. పదాలు తాను వాడేవి కాద న్నారు. వాల్ స్ట్రీట్ జర్నల్పై కేసు వేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. జెఫ్రీ ఎప్స్టీన్పై అమెరికాలో చైల్డ్ సెక్స్ ట్రాఫికింగ్ కేసు నమోదు అయ్యింది. సెక్స్ క్రైంలో దోషిగా తేలిన అతన్ని జైలులో వేశా రు. అయితే మన్హట్టన్ జైలులో శిక్ష అనుబవిస్తున్న అతను 2019లో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఎప్స్టీన్ కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికాన్యాయ శాఖ ఆదేశాలు ఇవ్వడంతో తాజా వివాదం మళ్లీ రాజుకున్నది. రూపర్ట్ ముర్డోక్ పై పరువు నష్టం దావా వేశారు.

